
# నీడ చెప్పిన కథ



చొప్పదండి సుధాకర్

"విచిత్రమైన విషయమేమిటంటే శరీరాని కన్నా మనసుకే రోగాలు ఎక్కువ!" ఈ విషయం మనకు, మన చుట్టు పక్కల ఉన్న వారిలో తొంభైతొమ్మిది శాతానికి తెలియదు. తెలిసిన ఆ ఒక్కశాతం కూడా దాన్ని నిజాయితీగా, స్పష్టంగా ఒప్పుకోరు.

అటువంటి తెగకుచెందినవాడే ప్రసాద్! ప్రసాద్ గురించి చెప్పుకోవాలంటే రెండు వాక్యాలు చాలు! ఒకటి నడివయసులో ఉన్న మధ్యతరగతి ఉద్యోగి... రెండు - దేనికీ ఓ పట్టాన సంతృప్తి చెందడు.

ప్రయాణం మొదలెట్టక ముందు మొదలెట్టాలని బెంగ. మొదలెట్టాకాపని అవుతుందో లేదో నన్న బెంగ. అదీ సఫలం అయ్యాక ఈ మాత్రానికే ఇంత హైరానా పడ్డానేమిటా ! అన్న బెంగ.!

వెరసి ప్రతి విషయం బెంగతో మొదలయి బెంగతో ముగియాల్సిందే! ఇన్ని 'ఆభరణాలకు' తోడు 'అబ్సెషన్' అనే అదనపు అర్హత కూడా ఉంది మరి ! 'అబ్సెషన్' జాడ్యం తనకుందని ప్రసాద్‌కు స్పష్టంగా తెల్సు. అయినా దాన్నెలా వొదిలించుకోవాలో తెలియదు. నవ్వొచ్చే అంశం ఏమిటంటే 'తెలియదు' అనే విషయం కూడా తెలియదు ! అటువంటి ప్రసాద్ అందర్లాగ ఇతరులకు హితబోధ చేస్తుంటాడు.

"అబ్సెషన్ అంటే అస్తమానం అపరాధ భావనతో కూడిన భయం అని డిక్షనరీలూ, మానసిక శాస్త్రం చెబుతున్నా, నా దృష్టిలో మాత్రం- అబ్సెషన్ అంటే సిస్టమ్ ఆఫ్ వాల్యూ గురించి తెలియకపోవడమే తప్ప మరేమీ కాదు-! ఇహ ఈ సిస్టమ్ ఆఫ్ వాల్యూ గురించి తెల్సుకొని దాన్ని అక్షరాలా ఆచరించగలిగితే జీవితంలో సగం సమస్యలూ - శోకాలు జెయించినట్టే.." ఎదురుగా ఉన్న శేషారత్నంతో మాట్లాడుతున్నాడు ప్రసాద్.

"అసలు సిస్టమ్ ఆఫ్ వాల్యూ అంటే ఏమిటి సార్?" వినయంగా అడిగాడు శేషారత్నం.

దాదాపు ఇద్దరు సమవయస్కులే అయినా ప్రసాద్ వ్యక్తిత్వం శేషారత్నాన్ని అస్తమానం భయభక్తులతో మసలుకొమ్మని అన్యాపదేశంగా

హెచ్చరిస్తుంటుంది. అందుకే ఎంత వొద్దను కొన్నా మాటల్లో గౌరవభావం అనుకోకుండానే తన్నుకొస్తుంటుంది. "అంటే ఏమిటో చెప్పా లంటే... దానికి ముందుగా కొంత ఉపోద్ఘాతం అంటే వివరణ ఇవ్వాలి. వాస్తవానికి ఇది సైకాలజీకి సంబంధించిన టెర్మినాలజీ! మీకు తెల్సు కదా - నేను ఎక్కువగా అటువంటి బుక్సే తిరగేస్తుంటాననీ..." "తిరగెయ్యటమేమిటీ? - తినేస్తుంటారు" పక్కనే ఉన్న శ్రీమతి లలిత వెటకరించింది. "అఫ్ కోర్స్.... అఫ్‌కోర్స్..." అతిశయంగా కాలర్ సర్దుకున్నాడు ప్రసాద్.

"నిజమే లెండీ... ఇంతకు ఆ సిస్టమ్ ఆఫ్... వర్కింగ్ గురించి చెప్పండి"

"వర్కింగ్ కాదు - వాల్యూ" శేషారత్నం తప్పు సవరించాడు ప్రసాద్.

"అదే - అదే - అదంటే ఏమిటనీ-?" వినయంగా ఒదిగిపోయి ప్రశ్నించాడు. ఆ సంభాషణ ఇక అప్పట్లో ముగియదని తీర్మానించుకొని లలిత లోనికెళ్ళిపోయింది. "అంటే ఏమిటో చెప్పాలంటే - వాస్తవానికి ఇది చాలా విలువైన విషయం! ఇటువంటి అమూల్యమైన విషయాలకు - మంచి మంచి ఉదాహరణలు జోడించి దాన్ని ఉపన్యాసం కింద మలచి ... తమకి తామే మానసిక శాస్త్రవేత్తల మనీ - కౌన్సిలర్లమనీ బాకా కొట్టుకొంటూ ఊరూరు తిరుగుతూ గంట ఉపన్యాసానికింత అంటూ వేలకు వేలు గుంజుతారు కొందరు" వివరించాడు ప్రసాద్.

"నిజమేలెండీ - బతకనేర్చినవారు" పత్రికలలో అపుడపుడు మూలల్లో చిన్నగా కనిపించే క్లాసిఫైడ్స్ గుర్తుచేసుకుంటూ అన్నాడు.

"పోతే ఏమడిగావ్ ? ఆఁ - సిస్టమ్ ఆఫ్ వాల్యూ గురించి కదూ-చెప్తా ఉదాహరణకి ఒక పాలవ్యాపారి ఉన్నాడను కొందాం. అతడు ప్రస్తుతం పది ఇళ్ళల్లో రోజూ పదిలీటర్ల పాలు పోస్తూ... నెలకి ఆరువేలు సంపాదిస్తున్నాడను కొందాం. ఆ సంపాదన అతడికి చాలదని తెలుసు. కానీ అంతకన్నా ఎక్కువ కష్టపడడం అతడికి వీలుపడదు. వీలుపడదంటే వీలు పడదని కాదు గానీ- వాస్తవానికి ఇష్టముండదు. ఎందుకంటే మరో పదిలీటర్లపాలు అదనంగా ఉత్పత్తి చేయాలంటే రెట్టింపు గేదెలు కొని రెట్టింపు కష్టపడాలి. కానీ - ఇది అతడికి ఇష్టముండదు. సిస్టం ఆఫ్ వాల్యూ గురించి చెప్పుకోవాల్సింది ఈ సందర్భంలోనే -! అంటే మరింత కష్టానికి మరింత ప్రతిఫలం - కానీ ఆ కష్టం నచ్చదు - పైగా ఫలితం వస్తే మాత్రం బాగుండని పిస్తుంది. అది చచ్చినా రాదు. అంటే సూత్ర మేమిటీ? దీర్ఘకాలిక కష్టానికి, దీర్ఘకాలిక సుఖం - కానీ దాన్ని తాత్కాలిక సుఖం డామినేట్ చేస్తుంది. దాంతో దేనికి ఎక్కువ విలువిచ్చామో, అదే మనతో జీవితాంతం తోడుగా వస్తుంది. ఇంకొంచెం స్పష్టంగా చెప్పుకోవాలంటే - ఒకటి త్యజిస్తే మరోటి దక్కుతుంది. ఏది త్యజించాలో నిక్కచ్చిగా తేల్చుకోవడమే సిస్టమ్ ఆఫ్ వాల్యూ - మనం దేనిని ఆహ్వానిస్తే అదే మన తోడుంటుంది, ఇంతే - ఇదే సిస్టమ్ ఆఫ్ వాల్యూ కథ" వివరించాడు ప్రసాద్. "గొప్పగా చెప్పారు సార్" కళ్ళు తేలేశాడు శేషారత్నం.

"ఆగాగు - అప్పుడే పొగిడెయ్యకు - మేటరింకా అయిపోలేదు. ఈ సిస్టమ్ ఆఫ్ వాల్యూ అర్థం చేసుకొన్నాకా ఇక తొట్రుపాటు ఉండకూడదు. ఫలానా విధంగా చేస్తే బాగుం టుందని, అనుకొని చేయలేకపోతే దాన్ని అంతటితో మర్చిపోయి రెండోదాన్నే త్రికరణ శుద్ధిగా ప్రేమించాలి. లేకపోతే బతుకు దుర్భరమౌతుంది" సూక్ష్మం బోధించాడు. "అర్థం కాలేదు సార్" తన అవగాహనా రాహిత్యాన్ని నిజాయితీగా ఒప్పుకొన్నాడు శేషారత్నం ! "కాదు... అది అర్థమయితే ప్రపంచంలో మనుషులకు అస్సలు దిగులనేదే ఉండదు.. ఈ చిన్న విషయం అర్థం గాకే ఇంత సంఘర్షణ - ఇన్ని వైకల్యాలు".

"కొంచెం వివరంగా చెప్పండి సార్" రత్నం బతిమాలాడు.

"చెబ్తా...చెబ్తా..ఉదాహరణకు మనం కాశ్మీర్ వెళ్లి దాని అంద చందాలు చూసి ఆనందించాలంటే దాదాపు ఇరవై వేలు ఖర్చవుతుంది. పైగా ప్రయాణం రిస్కూ - టైం కేటా యింపు మాన్‌పవర్ లాస్ - వగైరా సమస్యలు! అలాగని తోటివారెవ రయినా వెళుతుంటే చూస్తూ ఊరుకో లేం.అప్పుచేసయినా వెళ్ళాలనిపిస్తుం టుంది. కానీ అప్పు చేస్తే మళ్ళీ కొంత కాలం కష్టపడి దాన్ని తీర్చాలి. అంటే ఇప్పుడు రెండు విలువలున్నాయి. ఒకటి కాశ్మీర్ సందర్శన - రెండు దానికి సమానంగా ఇరవైవేలకు సంబం

## ఔత్సాహిక పారిశ్రామికవేత్త, సామాజిక కార్యకం నీతా అంబానీ

అత్యంత శ్రీమంతుడైన ముఖేష్ అంబానీ భార్య నీతా అంబానీ సామాజిక అంశాలకే అధికంగా స్పందిస్తారు. ఆమె ఔత్సాహిక పారిశ్రామిక వేత్త అయిన ఆమె సమాజసేవే ముఖ్యం అంటారు. రిలయన్స్ కార్మికులు వారి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండేందుకు ఆమె జామ్‌నగర్ ప్రాజెక్ట్ ద్వారా అలుపెరుగని కృషి చేశారు. హర్కిసోందాస్ హాస్పటల్‌లో ఆమె అందించిన సేవలు ఆమె విమర్శకుల నోళ్ళు మూయించాయి.

ముంబాయిలో నడుస్తున్న ధీరూబాయి అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో చదివించేందుకు తల్లిదండ్రులు పోటీ పడుతుంటారు. తన భర్త ముఖేష్‌కు సహధర్మచారిణిగా ఉంటూనే విద్య,



ఆరోగ్య రంగాలలో ఆమె విశిష్ట సేవలు అందిస్తుంటారు.ఇంతకీ నీతా వివాహ పూర్వస్థితికి వెడితే ఆమె ముంబయి సబర్బన్ అయిన శాంతాక్రెజ్‌లో ఒక మధ్యతరగతి సమిష్టి కుటుంబానికి చెందిన యువతి. కీ.శే.ధీరూబాయి అంబానీ భార్య కోకిలాబెన్ ఒక చోట నీతా ఇస్తున్న నృత్యప్రదర్శనను చూసి ముచ్చటపడ్డారు. కోకిల, నాట్యమయూరిని తన పెద్ద కోడలుగా చేసుకుంటే బాగుంటుందని ఆ క్షణమే నిర్ణయించుకున్నారు. ఇంకేముంది అదే జరిగింది ! మేరేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్. ఏమంటారు.

ధించిన చిక్కు ముడి – ఇప్పుడు దేనికి ఎక్కువ విలువిస్తామో అదే మనఃస్ఫూర్తిగా స్వీకరించాలి. అంతే ! రెండో ఆలోచనే ఉండ కూడదు. ఉంటే మాత్రం మనం పడే బాధ ఇరవైవేలు కాదు – ఇరవైలక్షలు పెట్టినా తీరదు. అంటే వెళ్ళాలను కుంటే అప్పు... దానివెంట ఉండే లంపటం హాయిగా స్వీకరించి వెళ్ళాలి. లేదనుకొంటే అంతకన్నా రెట్టింపు హాయిగా – కాశ్మీర్‌ని వెళ్ళే వారికి అవ్వ గించి, త్రికరణ శుద్ధిగా కిటికీలోంచి కనిపించే చెట్టూ చేమలే కాశ్మీరనుకొని తాదాత్మ్యం చెందాలి. ఇదే – సిస్టమ్ ఆఫ్ వాల్యూ.." ముగించాడు ప్రసాద్.

శ్రద్ధగా వింటోన్న శేషారత్నం పెద్దగా నవ్వాడు !

"నవ్వులాట కాదు, నిజం. ఈ స్థిత ప్రజ్ఞత సాధించిననాడు, మనిషికి దిగులూ–దుఃఖం రవంత కూడా ఉండవు. నిజానికి వాడంత హాయిగా హిమాలయాల్లో ఉండే ఋషి కూడా ఉండడు" ఊపిరి తీసుకోవడాని కన్నట్లు కొద్దిసేపు ఆగాడు. గదిలో నిశ్శబ్దం ఆవరించింది. శేషారత్నం చాలాసేపు ఏమీ మాట్లాడలేక పోయాడు. "బాగా చెప్పారు సార్! మీ 'గీతోప దేశం'తో ఆర్నెల్లుగా నన్ను విడవకుండా వేధిస్తోన్న సమస్యఒకటి నన్నొదిలి దూదిపింజలా తేలిపోయింది" హాయిగానవ్వి శ్వాస తీసు కొన్నాడు.

గుడ్ "అదే నిజమైతే నాకన్నా సంతోషించే వాడెవడూ ఉండడు"

"నిజం సార్ మీ మీదొట్టు" నమ్మకంగా అన్నాడు.

"మంచిది నమ్ము తున్నాను – లలితా రెండు కాఫీ పంపించు" అంటూ వంటింట్లోకి కేకేసి తిరిగి శేషారత్నం వైపు చూస్తూ "ఇంతకీ ఏమిటా సమస్య?" ప్రశ్నించాడు. "అదే సార్ – మీకు తెల్సిందే ! మా అబ్బాయిని మెడిసిన్ చేయించాలనుకున్న నిర్ణయం మీ 'క్లాస్' విన్నాక ఉపసంహరించుకొన్నాను" స్పష్టంగా అన్నాడు.

"నిజంగానా... పై పై మాటలా –"

"అమ్మమ్మా.... ఎంతమాట – త్రికరణశుద్ధిగానే" లెంపలేసుకొన్నాడు.

"ఏమిటీ – జ్ఞానబోధ అయ్యిందా?" అప్పుడే కాఫీతో హాల్లోకి ప్రవేశించిన లలిత నవ్వుతూ అడిగింది.

"ఆc – సగం అయినట్టే – " కాఫీ కప్పు అందుకొని బదులిచ్చాడు ప్రసాద్.

ప్రతిగా శేషారత్నం నిశ్శబ్దంగా నవ్వాడు. లలిత తిరిగి వంటింట్లోకి వెళ్ళ బోయింది. "కూచో లలితా – నువుకూడా కూచో" ప్రసాద్ భార్యను ఆదేశించాడు. వెళ్ళబోతున్నదల్లా ఆగి కుర్చీలో కూచుంది లలిత. రెండు నిముషాలు మౌనంగా జారు కొన్నాయి. "నిజం సార్ – ఒకవేళ నేను మా అబ్బాయిని గనక డాక్టర్ కోర్సుచేయిస్తే ప్రభుత్వ కోటా కింద సీటొచ్చినా ఐదేళ్ళూ ప్లస్ ఒక సంవత్సరం హౌస్‌సర్జన్ చేయడానికి అయిదారు లక్షలు ఖర్చవుతాయి. అది పూర్తయినా వొట్టి యం.బీ.బి.ఎస్‌కి ఇవాళ విలువే లేదు. మళ్ళీ ఏదో ఒక స్పెషలైజేషన్ చేయాలి. చేశాకా ప్రాక్టీసు పెట్టుకోవాలి. అట్లాకాక ప్రభుత్వోద్యోగం గనక చేస్తే వాళ్ళిచ్చే జీతం పెట్టిన ఖర్చుకి వడ్డీ కూడా తూగదు. అంటే ఎంత లేదన్నా మరో అయిదారు లక్షలు. ప్రాక్టీసు కుదురు కోవడానికి కనీసం రెండు మూడేళ్ళు. మొత్తానికి పదేళ్ళు, పన్నెండు లక్షల పెట్టుబడి ! ప్చ్ – ఎవరి సంగతి ఏమో గానీ నాలాంటి బక్కప్రాణికి ఈ జన్మలో సాధ్యం కాని పని –అంతకన్నా ఏ బి.ఎడో – లాకోర్సో మేలు –" నిట్టూర్చాడు.

"అదేనా నీ ఆఖరు నిర్ణయం!" రెట్టించాడు ప్రసాద్.

"ముమ్మాటికీ అదే – రెండో ఆలోచనే లేదు" ఖరాఖండిగా అన్నాడు శేషారత్నం.

"అయితే నీకిక తిరుగులేదు నిశ్చింతగా తిని నిద్రపోతావ్ – అంతే ! ఎందుకంటే ప్రపంచంలో రంధి లేని జీవితానికి మించిన గొప్ప అదృష్టం లేదు. దానిముందు వంద కోట్ల ఆస్తయినా దిగదుడుపే" ఇక చెప్పాల్సిందేమీ లేనట్టు అన్నాడు.

"అబ్బబ్బ – ఇక 'స్పీచ్' చాలుగానీ – భోజనానికి టైమైంది. అన్నయ్య మీరు లేవండీ భోజనానికి" లలిత శేషారత్నాన్ని ఆప్యాయంగా ఆహ్వానించింది.

"వొద్దమ్మా – భోజనానికన్నా మించిన తృప్తినిచ్చే సలహా అందుకొన్నాను. అది చాలూ – నమస్కారం" కుర్చీలోంచి లేచి చేతులు జోడించాడు. ప్రసాద్ లలితలు ప్రతినమస్కారం చేశారు. శేషారత్నం సెలవు తీసుకొన్నాడు.

✿ ✿ ✿

"ఏమిటోయ్ డల్‌గా ఉన్నావ్ !" పెళ్ళాన్ని దగ్గరగా తీసుకొని అన్నాడు ప్రసాద్.

"డల్‌గా ఉన్నా ఏమిటీ లాభం – అన్నీ కావాలిగా మీకు" సంకోచంగా అంది లలిత.

"అదేమిటోయ్ ఆరోగ్యకరమైన



## మానవ హక్కుల క్రియాశీల కార్యకర్త

## ఈరోమ్ షర్మిలా

**మ**ణిపూర్‌లో జరిగిన మాలోకం మారణకాండకు అస్సాం రైఫిల్స్ దళాన్ని నిరసిస్తూ గిరిజనయువతి ఈరోమ్‌షర్మీలా నిరవధిక నిరాహారదీక్ష చేపట్టింది. భద్రతా దళాలకు విస్తృతాధికారాలు ఇచ్చిన ఎఫ్ ఎస్ సి ఎ (1958) చట్టాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నది ఆమె డిమాండ్.

గత ఏడేళ్ళుగా ఆమె దీక్షకు ప్రభుత్వం స్పందించలేదు. గృహనిర్బంధం, బలవంతాన ఆహారం ఇవ్వటం, జైలు శిక్షలు అనుభవిస్తున్న ఆమె కృతనిశ్చయంతో ఉన్నారు.

ప్రపంచచరిత్రలోనే ప్రథమంగా అహింసారీతిలో సత్యాగ్రహం జరుపుతున్నది ఈరోమ్ షర్మీలా. ఆమె పట్టుసడల కూడదని కన్న తల్లిని కూడా కలవటం మానేసింది షర్మీలా.

దైవం, మహిళలే తనకు బలం అంటారు ఆ మహారాణి.

దాంపత్య జీవితం అన్ని రకాల టెన్షన్స్‌ని తొలగిస్తుందని తెలియదా - పెళ్ళయి పాతికేళ్ళు దాటుతొన్నా మనలాగా ఎంజాయ్ చేసేవారు నూటికి ఒక్కరు కూడా ఉండరు.

అది ఎంత గాఢమయిన ప్రేమయితే సాధ్యమో ఆలోచిస్తే గానీ అర్థం కాదు"

"చాల్లెండి సంబడం" అందంగా సిగ్గుపడింది లలిత.

ఇద్దరి మధ్య కాసేపు "మరింత మనోహరమయిన మౌనం చోటు చేసుకొంది.

"బాగుంది గానీ - అమ్మాయి పెళ్ళి విషయం ఏం చేశారు? దానికపుడే ఇరవై రెండు ఏళ్ళు -" మొగుడికి గుర్తు చేసింది.

"రానీ-రానీ-సమయం రానిదే ఏం చెయ్యలేం కదా!అన్నట్టూ- "

"అన్నట్టు లేదూ - విన్నట్టు లేదూ... ఆ శంకర్రావ్ గారు తెచ్చిన సంబంధం ఖాయం చేసేద్దాం-" అనునయంగా అంది.

"ఏదయినా చేయెుచ్చు - కానీ ముందు డబ్బుకావాలి ! అది కావాలంటే ఇల్లు అమ్ముడవ్వాలి" లాజిక్‌గా అన్నాడు ప్రసాద్.

"అం అదమ్ముడయ్యేదెప్పుడూ?" నిట్టూర్చింది లలిత.

"అంతలా నిరాశ పడకోయ్ - మనకూ మంచిరోజులొస్తాయ్ - మొన్నో మార్వాడీ అడిగాడు. కానీ అయిదులక్షలే ఇస్తానన్నాడు".

"అయిదు లక్షలంటే ఏమయినా తక్కువ అమౌంట్ అనుకొంటున్నారా?"

"అదేమిటోయ్ సెంటర్లో ఇల్లు ! కళ్ళు మూసుకొని ఎవరయినా పది లక్షలిస్తారు"

" ఆ - సెంటర్, రోడ్డు వెడల్పులో కొట్టుకుపోతే తెలిసొస్తుంది, అదీ గాక పాత ఇల్లూ - దానికా మాత్రమే గొప్ప, కూలితే అదీ రాదు" దెప్పి పొడిచింది.

"కూలినా వొట్టి జాగాకే అయిదు లక్షలిస్తారు. ఇహ రోడ్డు వెడల్పంటావా? ఆ మాట నేను పదేళ్ళప్పటినుండి వింటున్నా, అయ్యేది లేదు పొయ్యేదీ లేదు"

"ఇంతకు ఏమంటారూ?" విసుగ్గా అడిగింది.

"తొందరపడకు మొద్దూ! ఇంకో ఇద్దరు బ్రోకర్లు అడుగుతున్నారు. వాళ్ళిద్దరు పోటీ పడితే మన పంట పండినట్టే" నచ్చచెబుతున్నట్టు అన్నాడు.

"ఏం పంటో ఏమో - చూస్తుండగానే సంవత్సరాలు గడిచిపోతున్నాయి"

"అదీ మన మంచికే, ఏఏటికాయేడు ధర పెరుగుతుందే తప్ప దిగదు కదా!"

"ఇంతకీ ఏమంటారు? ఇల్లమ్మే దాకా అమ్మాయి పెళ్ళి చేయరా?"

"ఎట్లా చెయ్యమంటావే.... చేతిలో చిల్లిగవ్వ లేదు" అసహనంగా అన్నాడు.

"ఎందుకు చెయ్యలేరూ? ఆ హైదరాబాద్ సంబంధం వాళ్ళు నయాపైసా ఇవ్వకున్నా పెళ్ళి ఖర్చులతో సహా భరించి చేసుకొంటామన్నారుగా-" నిలదీసింది లలిత.

"కానీ అబ్బాయికి ఉద్యోగం లేదుగా?"

"ఉద్యోగం ఉన్న సంబంధమేమో అమ్మాయికి నచ్చలేదు" గొణుక్కుంది.

"చూడులలితా ! ఇందులో కూడా సిస్టమ్ ఆఫ్ వాల్యూ అమలు చెయ్యాలి! నవ్వుకోకు, హైద్రాబాద్ వాళ్ళు నయాపైసా ఇవ్వకున్నా చేసుకొంటారు కానీ, అబ్బాయికి ఉద్యోగం లేదు. శంకర్రావ్ తెచ్చిన సంబంధానికి అన్నీ ఉన్నాయి కానీ అమ్మాయికి నచ్చలేదు. ఇందులో నిర్మొహమాటంగా నిర్ణయం తీసు కొంటే ప్రాబ్లమ్ తీరిపోతుంది అంతే -" విశ్లేషించాడు.

"ఏ నిర్ణయం తీసుకొన్నా ముందైతే ఇల్లు అమ్ముడవ్వాలిగా!" ఆమె గొంతులో కోపం.

"అదీ నిజమే"

"అన్నీ నిజమే - అన్నీ ముఖ్యమే అమ్మాయి పెళ్ళి తప్ప" విసురుగా బయటకు నడిచింది. వెళ్ళిపోతున్న భార్యవైపు చూస్తూ ప్రసాద్ ఉసూరుమన్నాడు.

✿ ✿ ✿

వారం గడిచింది ! కానీ వారమంతా వర్షాలతోనే గడిచింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ బలమైన అల్పపీడనం వల్ల ఎడతెరిపి లేని కుండపోత వర్షాలకు రాష్ట్రమంతా అల్లకల్లోలమయింది. వేలాది ఇల్లు నేలమట్ట మయిపోయాయి. అందులో ప్రసాద్ పాత ఇల్లు ఒకటి ! ఏ మాత్రం ఆశ లేకుండా పోయింది!!

ఇపుడు 'ఇల్లు' కానీ, ఇంటి స్థలం కానీ కొనడానికి ఎవరూ ముందుకొచ్చే ప్రసక్తే లేదు. ఎందుకంటే రోడ్డు వెడల్పుకు మూలమీద అడ్డుగా ఉన్న ఇల్లు అదొక్కటే ! కాబట్టి ఎంత ప్రయత్నించినా నష్టపరిహారమేదయినా వస్తే వస్తుందేమో గానీ మళ్ళీ ఇల్లు కట్టే అవకాశమే లేదు. ఆ సహాయం - అదే పరిహారం పాతికో పరకో వేలు తప్పితే లక్షలయితే అస్సలు కాదు!

అమ్మాయి పెళ్ళితో సహా అన్నింట్లో సిస్టమ్ ఆఫ్ వాల్యూ గురించి అస్తమానం హోరెత్తే ప్రసాద్, ఆచరణలో ముఖ్యంగా ఇల్లు అమ్మకం విషయంలో అసలు 'వాల్యూ' వెంట్రుక వాసి కూడా పాటించలేకపోయాడు. ఆ కోణంలో గట్టి సలహా ఇవ్వడానికి పెళ్ళాం కూడా ధైర్యం చేయలేకపోయింది. ఎందుకంటే ఆమె మహా గొప్ప ఇల్లాలు ! ఎంత గొప్పదంటే కొంపలు మునిగిపోతున్నా నోరెత్తలేని మంచితనం ఆమె సొంతం. కొంతమందికి 'మంచితనం' ఎక్కడ లేని 'కిక్కు' ఇస్తుంటుంది. ఆ కిక్కులో వాళ్ళు ఒకోసారి జీవితాన్నే కోల్పోతారు !

ఎందుకంటే ఇల్లు అమ్మాలని నిర్ణ యించుకొన్న ప్రసాద్ బోకర్లిద్దరిలో ఎవరికి అమ్మాలో త్వరగా, ఖచ్చితంగా నిర్ణయించు కోకపోవడం మొదటి తప్పు. ఆ తప్పు కాదను కొన్నా కూతుర్ని నయాపైసా కట్నం అడగని వాళ్ళకివ్వకపోవడం రెండో తప్పు అన్నింటికన్నా పెద్ద తప్పు - అతడు నిన్ననే ఆత్మహత్య చేసు కోవడం....!!

ఇక్కడా అతడి సిస్టమ్ ఆఫ్ వాల్యూ ఫెయిలయింది! ఎలాగంటే బతకడం కన్నా చావడమే గొప్ప విలువ అనుకోవడం ఫెయిల్ కాక సక్సెస్ ఎట్లా అవుతుంది?

ఏదయినా చెప్పడం తేలికే! ఆచరించ డమే అసలయిన కష్టం ! అది తెలియని కోతల్రాయుడికి ఇన్నాళ్ళూ ఊడిగం చేసినందుకు నేను సిగ్గుతో తలదించుకోవాల్సొచ్చింది. వొట్టి తల దించుకోవడమే కాదు - కనీసం ఉనికి కూడా లేకుండా పోతున్నాను. ఇంతకి నేనెవరో మీకు చెప్పనేలేదు కదూ - చెప్తాను మీరే మర్చిపోయారు దారుణంగా !

పోనిద్దూ మళ్ళీ చెబుతానూ - నేను ప్రసాద్ నీడని ! గుర్తొచ్చిందా? మొదటే మనవి చేసుకొన్నా- ఇది 'నీడ చెప్పిన కథ' అనీ-!!!